సాక్షి
నల్లగొండ

ఆదివారం । 1 । జనవరి । 2023

అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందేలా చూస్తాం

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి
- జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



- 8లో

ఈ ఏడాదే పవర్ ప్లాంట్

- పనులు వేగవంతం చేస్తాం
- ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు
- 'సాక్షి'తో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నల్లగొండ : కొత్త సంవత్సరంలో యాదాద్రి అల్ట్రా మెగా పవర్‌ప్లాంట్ మొదటి దశను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. 2023 కొత్త సంవత్సరంలో అదే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. పవర్‌ప్లాంట్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న పనులను మరింత వేగవంతం చేస్తామని చెప్పారు. పవర్ ప్లాంట్‌ను అడ్డుకునే కుట్రలను అధిగమించి రెండు మూడు దశల పనులను కూడా రెట్టించిన వేగంతో ముందుకు తీసుకెళ్తామని వివరించారు. ఉమ్మడి జిల్లా ప్రజలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వాటిని మరింత వేగవంతం చేస్తామన్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు మెడికల్ కాలేజీలు ఇచ్చారని, నల్లగొండలో మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు. ఉమ్మడి జిల్లాలో గతంలో ఎన్నడూ చేయలేనంతగా అభివృద్ధి పనులను చేపట్టామని, వాటిని 2023 సంవత్సరంలో పూర్తి చేసేలా చేస్తామన్నారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన రోజున రూపొందించిన ఎజెండా అంశాలను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి రాగానే అమలు పరిచామన్నారు. యావత్ తెలంగాణ సమాజం సుభిక్షంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తగిన ప్రణాళికలు రూపొందించి సుభిక్షమైన పాలనను అందించి కొత్త ఒరవడిని సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు..

జిల్లా ప్రజలకు మంత్రి జగదీశ్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఈ నూతన సంవత్సరంలో తీసుకోబోయే నిర్ణయాలు వారి అభ్యున్నతికి దోహదపడాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలోనూ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రభుత్వం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

● న్యూ ఇయర్ జోష్



నల్లగొండలో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ కేక్ కట్ చేసి కేరింతలు కొడుతున్న విద్యార్థినులు

అభివృద్ధి ఫలాలు అందేలా చూస్తాం

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి
- జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నల్లగొండ: ఈ ఏడాది కూడా ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందేలా చూస్తామని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2022 సంవత్సరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అన్నింటిని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు పేదలకు అందే విధంగా చేస్తామని చెప్పారు. నల్లగొండ సుందరీకరణ పనులతో పాటు జిల్లాలోని అన్ని శాఖల ఆధ్వర్యంలో కొనసాగే కార్యక్రమాలు నిర్ణీతకాలంలో పూర్తిచేసి ఆ ఫలాలు ప్రజలకు అందేలా జిల్లా యంత్రాంగం పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ అభివృద్ధి పథంలో పయనించాలని ఆయన ఆకాంక్షించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

- BBGలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును: షాద్‌నగర్ (రంగారెడ్డి జిల్లా) సమీపంలో BBG(బిల్డింగ్ బ్లాక్స్) లోని ప్లాట్లు కొనబడును, అమ్మబడును. సెల్. 8309715131, 9010707747. [J-1303]

FOR SALE

- మిర్యాలగూడలో MLG to HYD హైవే పైన అన్ని సౌకర్యములతో అభివృద్ధి చేయబడి, రన్నింగ్ కండీషన్ ఉన్న పెట్రోల్ బంక్ అమ్మకానికి కలదు. వివరాలకు. సంప్ర. 99127 38000, 9010975003 [HA-830]

Services

BUSINESS OFFER

- Good Oppartunity to Earn Money PIS, Contact : Khammam. Cell : 89196 56387. [M-1203134]
- ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 6300982038 [H-787416]

డాక్యుమెంట్స్ పోయినది

- 110/1990, 919/1989 నెంబర్లు గల ఒరిజినల్ లింక్ దస్తావేజులు మిర్యాలగూడ బస్టాండుకు పోయే దారిలో పోయినవి. దొరికినవారు మందడి యాదగిరిరెడ్డి మిర్యాలగూడ సెల్ : 9177936134 తెలియజేయగలరు. [Y-746796]

GOLD FINANCE

- నంప్ర: సెల్: 79977 89771 బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. [B-917]

Wanted

- అతి తక్కువ పెట్టుబడితో కంపెని నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి క్రొత్త రికార్డ్స్ వ్రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ : 8465843194 [G-338]
- నల్లగొండ డివికె రోడ్ నందు హాస్పిటల్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ అనుభవం గల వారు మరియు నర్సింగ్ డిగ్రీ గల వారు స్త్రీ/పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ సెల్: 6300337955 [Y-772723]
- 13 సం॥ల నుండి మార్కెట్‌లో ఉన్న బ్రెడ్ కంపెనీకి సేల్స్‌మెన్ సూర్యాపేట ఏరియాలో కావలెను. సంప్ర॥ 9885790449, 9966290790 [YA-1729]
- ప్రముఖ డిటర్జెంట్ కంపెనీకి ఏరియా వారిగా డిస్ట్రీబ్యూటర్స్ మరియు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. సంప్ర॥ 7729991156, 9848005286 [Y-1052631]
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1203189]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రసులు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776225]
- Wanted (M/F) ITI Civil / Diplomo Civil Holder To Work at Bank Valuers Office Suryapeta Exp. Persons Prefered Send Resume, Whatsapp No : 95057 99599 [V- 776958]
- VRS రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులు, LIC ఏజెంట్స్, టెలికాలర్స్, మార్కెటింగ్, రిసెప్షనిస్ట్ M/F, సాలరీ + T.A.D.A+ బోనస్. నార్కట్ పల్లి & హైదరాబాద్‌లో. ఫోన్. 9640044411. [HA-10002]
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్‌ను చూసుకొవడానికి వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీతం: 18K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 9848571888. [H-786810]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచు రించే క్లాసిఫైడ్ ప్రకట నలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందిం చాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రజలు సురక్షితంగా ఉండాలి

- ఎస్పీ రెమా రాజేశ్వరి



నల్లగొండ: గత రెండేళ్లుగా ప్రజలు కోవిడ్ కారణంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ కొత్త సంవత్సరంలో ప్రజలంతా సురక్షితంగా ఉండాలని ఎస్పీ రెమా రాజేశ్వరి అన్నారు. శనివారం ఆమె 'సాక్షి'తో మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో జిల్లా పోలీస్ శాఖ కొన్ని లక్ష్యాలను నిర్ణయించుకుందని తెలిపారు. ఎస్‌హెచ్‌ఓలందరికీ శాస్త్రీయ పరిశోధనలపై కాలానుగుణంగా శిక్షణ ఇచ్చి సాంకేతిక పరిజ్ఞానం మెరుగుపర్చాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఇన్వెస్టిగేషన్ టెక్నిక్‌లపై ప్రత్యేక కోర్సులను కూడా నిర్వహించబోతున్నామని, సైబర్ నేరాలను అరికట్టేందుకు గాను ఐటీ కోర్ సభ్యుల సామర్థ్యాలు, సాంకేతిక నైపుణ్యం పెంపొందించేందుకు చర్యలు తీసుకోబోతున్నామని వివరించారు. పోలీస్ అధికారులకు పని ఒత్తిడిని తగ్గించేందుకు ధ్యానం వంటి కార్యకలాపాలను నిర్వహిస్తామనన్నారు.

కొత్త సంవత్సరం ఉత్సాహం నింపాలి

- జిల్లా జడ్జి జీఎస్. జగ్జీవన్‌కుమార్



రామగిరి(నల్లగొండ): నూతన సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త ఉత్సాహం నింపాలని జిల్లా జడ్జి జగ్జీవన్ కుమార్ అన్నారు. శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమ సమాజ నిర్మాణానికి కృషిచేయాలి. జిల్లా పరిధిలో అన్ని కోర్టుల్లో ఐదు సంవత్సరాల పైబడిన కేసుల పరిష్కారానికి కృషిచేస్తున్నామని, 2023లో నూతన కోర్టు భవనం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ముద్దాయిలకు న్యాయ సహాయం అందించేందుకు గాను డిఫెన్స్ లీగల్ ఏయిడ్ సిస్టంలో ఈ ఏడాది నుంచి న్యాయవాదుల కేటాయింపు జరగనుందని వివరించారు.

బొగ్గు లారీలో మంటలు

నకిరేకల్: సీజ్ అయిన బొగ్గు లారీని అటవీశాఖకు సంబంధించిన నర్సరీకి తరలిస్తుండగా విద్యుత్ తీగలు తగిలి మంటలు అంటుకున్నాయి. ఈ సంఘటన నకిరేకల్ మండలంలోని నెల్లిబండ శివారులో శనివారం చోటుచేసుకుంది. నకిరేకల్ ఫైర్ స్టేషన్ ఎస్‌ఐ భీముడు తెలిపిన వివరాల ప్రకారం.. పది రోజుల క్రితం కేతేపల్లి మండలం శివారులో అనుమతి లేకుండా బొగ్గును తరలిస్తున్న లారీని అటవీశాఖ అధికారులు పట్టుకుని సీజ్ చేశారు. బొగ్గు లోడుతో ఉన్న ఆ లారీని శనివారం మధ్యాహ్నం నెల్లిబండ శివారులోని ఫారెస్టు నర్సరీకి తరలిస్తుండగా విద్యుత్ తీగలు తగిలి లారీలోని బొగ్గుకు మంటలు అంటుకున్నాయి. వెంటనే అప్రమత్తమైన లారీ డ్రైవర్ ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందివ్వడంతో వారు వచ్చి మంటలు ఆర్పారు.

మహిళ అదృశ్యం



నర్ర అనిత

రామన్నపేట: మండలంలోని సర్నేనిగూడెం గ్రామానికి చెందిన మహిళ అదృశ్యమైనట్లు శనివారం ఫిర్యాదు అందిందని రామన్నపేట ఎస్‌ఐ ఎం. లక్ష్మయ్య తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. సర్నేనిగూడెం గ్రామానికి చెందిన నర్ర అనిత (42) డిసెంబర్ 28న దెబ్బతగిలిన తన చేతికి వైద్యం చేయించుకుంటానని చెప్పి రామన్నపేటకు వెళ్లింది. సాయంత్రం అయినా ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తెలిసిన వారి ఇళ్లలో వెతికారు. ఎంత వెతికినా అనిత ఆచూకీ లభించకపోవడంతో ఆమె భర్త సాలయ్య శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.